చిన్నాచితకా రోగానికి యాంటీబయాటిక్స్

- దీని వాడకంవల్ల నిజంగా జబ్బు నివారణకు మందులు పనిచేయవంటున్న నిపుణులు
-వ్యాధినిర్ధారణ సరిగా చేశాకే సూచించాలి
-వైద్యులకు ఐసీఎంఆర్ మార్గదర్శకాలు

హైదరాబాద్, మే 4 ప్రభాతవార్త : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల జలుబు, జ్వరంవంటి వాటి బారిన పడుతున్న వారు దాదాపు అన్ని ఇళ్లలో ఉంటున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటివి రాగానే నేరుగా మందుల దుకాణానికి వెళ్లి యాంటిబయా టిక్స్ తీసుకోవడం ఇటీవల కాలంలో మామూలైపోయింది. కొద్దిపాటి జ్వరం వచ్చినా, గొంతులో నొప్పిగా అనిపించినా వెంటనే యాంటీబయాటిక్స్ వాడటం చాలా మందికి ఉన్న అలవాటు. కొందరు వైద్యులూ వీటిని సూచిస్తున్నారు. ఇకపై అలా చేయొద్దని భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) పేర్కొంది. ఇలా ఇష్టారాజ్యంగా వాడితే యాంటీబయాటిక్స్ అసలు పనిచేయడమే మానేస్తాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు సమర్థ చికిత్స అందించడానికి కనుగొన్న దివ్య ఔషధాలే యాంటిబయాటిక్స్. కొన్ని రకాల వ్యాధుల వల్ల వచ్చే తీవ్రమైన దుష్ఫలితాలను తగ్గించడంలో ఇవి సమర్థంగా పనిచేస్తాయి. ప్రస్తుతం కొన్ని రకాల బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయాటిక్స్ పనిచేయడం లేదు. దీన్నే వైద్య పరిభాషలో యాంటీ బయాటిక్ నిరోధకత అంటున్నారు. యాంటీబయోటిక్స్‌ను అతిగా వాడటమే దీనికి ప్రధాన కారణం. అవసరం ఉన్నా లేకున్నా యాంటీబయాటిక్స్‌ను వాడటం వల్ల వాటికి లొంగని బ్యాక్టీరియా ఇంకా వృద్ధిచెందుతోంది. రోగులకు యాంటీబయాటిక్స్‌ను సూచించడంలో కాస్త సంయమనంతో వ్యవహరించాలని వైద్యులకు భారత వైద్య పరిశోధన మండలతి (ఐసీఎంఆర్) సూచించింది. వాతావరణ మార్పుల వల్ల వచ్చిన న్యూమోనియాకు అయిదు రోజులు, ఆస్పత్రిలో వచ్చే న్యూమోనియాకైతే ఎనిమిది రోజుల పాటు యాంటీబయాటిక్స్ వాడాలని ఇటీవల ఐసీఎంఆర్ తాజా మార్గదర్శకాల్లో చెప్పింది.

తుమ్మినా దగ్గినా నీరసమున్నా ఆయాసమున్నా వొళ్ళు నొప్పులు వైరల్ జ్వరం ఏదైనా ఒక్కటే మందు.. యాంటీబయాటిక్. ఇలా చిన్నాచితకా రోగానికి యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా వాడటం చాలామందికి అలవాటైపోతుంది. చివరి అస్త్రంగా వాడాల్సిన వాటిని తొలిదశలోనే వాడేస్తున్నారు. వైద్యులు సూచించక పోయినా కొందరు సొంతంగా వాడుతున్నారు. ఇది ఆందోళన కలిగించే అంశమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా ఇష్టారాజ్యంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల నిజంగా అవసరమైనప్పుడు వాడినా అవి పనిచేయని పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

అంటే అప్పటికే మనుషుల్లో వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ క్రిములకు యాంటీబయాటిక్స్‌ను తట్టుకునే శక్తి (యాంటీబయాటిక్స్ రెసిస్టెన్స్) వచ్చి ఉంటుందన్న మాట. వ్యవసాయ పంటలకు విచ్చలవిడిగా పురుగుమందులను (యాంటిబయాటిక్స్) చల్లుతున్నారు. అధిక పాల ఉత్పత్తి కోసం పాడి పశువులకు ఇంజెక్షన్‌లు (యాంటీబయాటిక్స్) ఇస్తున్నారు. ఈ విధమైన ఆహారం, పాలు తీసుకోవడం ద్వారా అప్పటికే మానవ శరీరంలో అధిక శాతం యాంటీబయాటిక్స్ ఉంటున్నాయని అధ్యయనాలు స్పష్టం చేస్తుండటం గమనార్హం. వాస్తవానికి దేశంలోని చాలా కాం బినేషన్ యాంటీబయాటిక్స్‌ను వాడొద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. రెండు మూ దురకాలకు చెందిన యాంటీబయా టిక్స్‌ను కలిపి (కాంబినేషన్) వాడటం సరైం దికాదని పేర్కొంది. కాంబినేషన్ మందుల ను కుష్టు, క్షయ వంటి వ్యాధులకు వాడాలి కానీ మన వద్ద చిన్న చిన్న రోగాలకు కూడా కాంబినేషన్ ఔషధాలు వాడుతున్నారు. ఒకటి అవసరమైనచోట రెండు వాడటం వ ల్ల కూడా ఆ మందు పనిచేయని పరిస్థితి వ స్తుంది. అయినా కొన్ని కంపెనీలు ఇష్టమొ చ్చినట్లుగా మార్కెటింగ్ చేసుకుంటున్నాయి. ఔషధ నియంత్రణలో ఉన్న లోపాలను ఆధారం చేసుకొని దందా నిర్వహిస్తున్నాయి. అమ్ముడవుతున్న యాంటీబ యాటిక్స్‌లో 90 శాతం ప్రైవేటు ఆసుపత్రులు, ప్రాక్టీషనర్‌లు రాస్తున్నవేనని అధ్యయనం తేల్చి చెప్పింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా అధ్యయనం ప్రకారం మన దేశంలో మాంసం, పాలు, పాల పదార్థాలు, గుడ్లు, వివిధ రకాల పంటల (ఆహార పదార్థాలు) వినియోగం ద్వారా 80 శాతం యాంటీబయాటిక్స్ మానవ శరీరంలోకి వెళ్తున్నాయని తేల్చింది. చర్మానికి సంబంధించిన ఇన్ఫెక్షన్‌లు బ్లడ్ ఇన్ఫెక్షన్‌లుగా మారితే అక్కడున్న పెన్సిలిన్‌కు సంబంధించిన యాంటీబయాటిక్‌కు లొంగని పరిస్థితులు 65 శాతం ఉంటున్నట్లు తెలిపింది. దీంతో డోసు ఎక్కువున్న యాంటీబయాటిక్స్ వాడాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. అలాగే ఉదర ఇన్ఫెక్షన్, బ్లడ్ ఇన్ఫెక్షన్‌గా మారితే 85శాతం ఉంటున్నట్లు పేర్కొంది. యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా వాడటానికి ఇన్ఫెక్షన్‌లే ప్రధాన కారణం. ఇప్పటికే 54శాతం ఇళ్ళల్లో శుచీ శుభ్రత పాటించడం లేదు. సబ్బుతో చేతిని కడుక్కోలేని స్థితి ఉన్న ఇళ్ళు 32 శాతం ఉన్నాయి. నీటి వసతి లేని ఆసుపత్రులు 6 శాతం ఉన్నాయి. పారిశుద్ధ్యం సరిగా పాటించని ఆసుపత్రులు 22 శాతం ఉన్నాయి. వ్యర్థాలను సరిగా నిర్వీర్యం చేయని ఆసుపత్రులు 27 శాతం ఉన్నాయి. ఇలాంటి కారణాల వల్ల ఇన్ఫెక్షన్‌లు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. యాంటీబయాటిక్స్ వాడకాన్ని తగ్గించేలా, ఇన్ఫెక్షన్ రాకుండా చూసేలా ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు.

అదే జోరు..అదే ఉత్సాహం..

హైదరాబాద్, మే 4 ప్రభాతవార్త

ఉప్పల్ క్రికెట్ స్టేడియం హోరెత్తింది. గురువారం రాత్రి సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్‌రైజర్స్ జట్లు మధ్య జరిగిన ఐపీఎల్ ట్వంటీ 20 మ్యాచ్‌ను చూసేందుకు అభిమానులు పోటెత్తారు. ఈ సీసన్‌లో ఇక్కడిది ఐదో మ్యూచ్ అయినప్పటికీ వీక్షకుల్లో ఉత్సాహం తగ్గలేదు. సన్ రైజర్ల జెండాలతో స్టేడియం ఉర్రూతలూగింది. మొత్తంగా ఉప్పల్ స్టేడియంలో మరో వేసవి సాయంత్రం పర్తి వినోదాన్ని అందించింది. క్రీడాకారులకు మద్దతుగా ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ అభిమానాన్ని చాటారు. ఉప్పల్ రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయాయి. మెట్రో స్టేషన్ క్రీడాభిమానులతో నిండిపోయింది.

సమాజ హితం కోసమే దాసరి సినిమాలు తీశారు : తలసాని

- చిత్రపురి కాలనీలో దాసరి నారాయణరావ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి

నార్సింగి, మే 4 ప్రభాతవార్త :

దర్శకరత్న దాసరి నారాయణరావు సమాజ హితం కోసమే సినిమాలు తీసేవారని, సినీ రంగానికి పెద్ద దిక్కుగా ఉండి అందరి కష్టాలు తీర్చారని రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌రావ్ పేర్కొన్నారు. గురువారం మణికొండ మున్సిపల్ పరిధిలోని చిత్రపురి కాలనీలో "దాసరి నారాయణరావ్" విగ్రహాన్ని అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేనితో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ కార్మికుల పక్షపాతిగా ఉంటూ 24.సంఘాల అభిమానం పొందారని, సినీ పరిశ్రమకు పెద్ద దిక్కుగా ఉండి, ఏ సమస్య వచ్చినా పరిష్కరించారని గుర్తు చేశారు. ఏకంగా 150.సినిమాలు తెరకెక్కించి గిన్నీస్‌బుక్ రికార్డును సొంతం చేసుకున్నారన్నారు. ప్రజా హితం కోసం దాసరి తీసిన సినిమాలు ప్రజలను ఉర్రూతలూగించాయన్నారు. బొబ్బిలిపులి, సర్దార్ పాపారాయుడు, ఒసేయ్ రాములమ్మ వంటి సినిమాలు బహుళ ప్రజాదారణ పొందాయన్నారు. రాజకీయ నాయకుడిగా, సినీ పెద్దగా, కేంద్రమంత్రిగా అనేక రంగాలలో దాసరి తనదైన ప్రత్యేక స్థానంను నిలబెట్టుకున్నారన్నారు. దాసరి మరణానంతరం సినీ పరిశ్రమకు పెద్దదిక్కు లేకుండా పోయిందన్నారు. చిత్రపురికి కావాల్సిన అన్ని సహాయ, సహకారాలను తెలంగాణ సర్కారు అందిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. అనంతరం చిత్రపురి కాలనీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని మాట్లాడుతూ దర్శకరత్న నారాయణ రావ్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. నట సార్వభౌముడు ఎన్టీఆర్, చిత్రపురి కాలనీ రూపశిల్పి డాక్టర్ ఎం.ప్రభాకర్‌రెడ్డిల విగ్రహాలను కూడా వారి జయంతిల రోజు ఆవిష్కరిస్తామని తెలిపారు. దాసరి పలుకుబడితో చిత్రపురికి అప్పటి సర్కారు అనేక రాయతీలు ఇచ్చిందన్నారు. తెలుగు సినీ పరిశ్రమ ఉన్నంత కాలం దాసరిని తలుచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాతలు సి. కళ్యాణ్, దామోదర ప్రసాద్, దర్శకుడు ఎన్. శంకర్, రేలంగి నరసింహ్మారావ్, దాసరి తనయుడు అరుణ్ కుమార్, ఫిలీంచాంబర్ అధ్యక్షులు బసిరెడ్డి, నిర్మాత ప్రసన్న కుమార్, మణికొండ మున్సిపల్ కౌన్సిలర్లు హైమాంజలి అనిల్ కుమార్, వసంత్‌రావ్ చౌహాన్, కాలనీ కార్యదర్శి పిఎస్ఎన్ దొర, కోశాధికారి లలిత, సభ్యులు అనిత, రఘు బత్తుల, అలహరి, రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ చిత్రపురి కాలనీలో దర్శకరత్న దాసరి నారాయణరావ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.

వారంరోజులపాటు ఉచిత 'అవధాన శిక్షణా' శిబిరం

రవీంద్రభారతి, మే 4 ప్రభాతవార్త :

తరతరాల తెలుగుజాతి సొత్త అయిన అవధాన వారసత్వ సంపదను పదిలంగా కాపాడుకొంటూ భావితరాలకు అందించేందుకు అవధాన విద్యా, రక్షణ, శిక్షణ, ప్రచార ప్రాభవోద్దీపన ప్రధానలక్ష్యంగా స్వతంత్ర, స్వయం ప్రతిపత్తి కలిగిన స్వచ్ఛంద సేవాసంస్థ అవధాన విద్యావికాస పరిషత్ ఆధ్వర్యంలో పద్మారావునగర్‌లోని శ్రీశివానంద ఆశ్రయంలో ఈ నెల 8 నుండి 14వ తేదీవరకు వారంరోజులపాటు పూర్తి ఉచిత వసతి సదుపాయాలతో ఔత్సాహికులకు అవధాన శిక్షణ శిబిరాన్ని ఏర్పాటుచేసి శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మరుమాముల దత్తాత్రేయశర్మ మీడియాకు తెలిపారు. ఈ శిబిరంలో సంప్రదాయబద్ధంగా అవధానంలోని కీలకాంశాలను ప్రత్యక్షంగా బోధించి శ్లోక, పద్యపఠన, వ్యాకరణ ఛందోవిశేషాలు, పూర్వావధానుల పూరణలు, కావ్యరీతులు, ఆశుకవిత్వ సాధన, మనోధైర్యం, వ్యక్తిత్వవికాసం, ధార ధారణ చమత్కార భాషణాది విశేష నైపుణ్యాల అభ్యాసాలు, వ్యుత్యన్నత పెంచుకొనే విధానాలు, అవశ్యపఠనీయ గ్రంథాలు వంటి అనేక అంశాల సమాహారంగా ఏడురోజులపాటు ఈ శిబిరానికి ప్రణాళిక రూపొందించినట్లు, దిగ్ధంతులైన అవధాన కవి పండితులు ఈ శిబిరంలో పాల్గొని పాఠాలను చెప్పనున్నారని, అంతేకాక అవధాన ప్రదర్శనలు కూడా ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. ఈ ఉచిత శిక్షణా శిబిరంలో పంచసహస్రావధాని మేడసాని మోహన్; అవధాన ప్రాచార్య డా. ధూళిపాళ మహదేవమణి; శతావధాని పంచానన డా. జి.ఎం.రామశర్మ; సంస్కృతాంధ్ర శతావధానులు డా. అయాచితం నటేశ్వరశర్మ; డా. ముదిగొండ అమర నాథ శర్మ; ముత్యంపేట గౌరీశంకరశర్మలు; విద్వత్కవి శ్రీరంగాచార్యులు; శతావధాని ఆముదాల మురళి; శతావధానులు బులుసు అపర్ణ; భరతశర్మ; శివరామకృష్ణ; రాంభట్ల పార్వతీశం; సందీప్‌శర్మ తదితర మొత్తం 24మంది అవధాన కవి పండితులు ఆచార్యులుగా పాల్గొంటున్నట్లు ఎం.దత్తాత్రేయశర్మ వి రించారు. ఔత్సాహికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

మనం మారాలి నాటక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు తదితరులు

మొదటి సారిగా నగరంలో ఫుట్‌బాల్ స్కేటింగ్ ప్రపంచకప్ పోటీలు

తార్నాక, మే 4 ప్రభాతవార్త:

ఏషియాలోనే మొట్టమొదటి సారిగా హైదరాబాద్ నగరం గచ్చిబౌలి స్టేడియంలో 15వ ప్రపంచకప్ ఫుట్‌బాల్ స్కేటింగ్ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఫుట్ బాల్ స్కేటింగ్ (ఎఫ్ఐఎఫ్ఎన్) అధ్యక్షుడు మొగ్ధి సల్మాన్ పౌర్, జాహ్రా అబ్దొలి హ్రాండ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా యూనివర్సీటీలోని ఐసీఎస్ఎస్ఆర్ హాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి వచ్చిన ఫుట్ బాల్ స్కేటింగ్ కోచ్‌లు, క్రీడాకారులకు టోర్నీ నిర్వాహణపై సదస్సు నిర్వహించారు. ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఫుట్ బాల్ స్కేటింగ్ (ఎఫ్ఐఎఫ్ఎన్) అధ్యక్షుడు మొగ్ధి సల్మాన్ పౌర్ కోచ్‌లకు, క్రీడాకారులకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా మొగ్ధి సల్మాన్ మాట్లాడుతూ ప్రపంచకప్ పోటీలకు హైదరాబాద్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. నగరం ఎంతో అందంగా ఉందన్నారు. ఇక్కడి స్పోర్ట్స్ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వం తమకు ఎంతో గౌరవాన్ని అందించి స్వాగతించారని అందుకు తాము గర్వంగా ఫీలవుతున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు వివిధ దేశాల నుంచి 62 టీమ్‌లు, 45 దేశాల నుంచి వస్తాయని, అండర్ 10 నుంచి అండర్ 17 వరకు పురుషులు, బాలికలు, యువతులు పాల్గొంటారని వెల్లడించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అధికారికంగా త్వరలో పోటీల తేదీని ప్రకటించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుట్‌బాల్ స్కేటింగ్ సంఘం అధ్యక్షుడు గజ్జెల నగేష్, ప్రధాన కార్యదర్శి డి. దీపక్‌కుమార్, ప్రొ.రాజేష్ కుమార్ కోషాదికారి ఎంఏ ఖదీర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సల్మాన్‌ను సంఘం ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఫడరేషన్ అధ్యక్షుడు మెహది సల్మాన్ పౌర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

జలమండలిలో పనిచేసే కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జిఓ 14,60 అమలు చేయండి

ఎండికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

హైదరాబాద్, మే 4 ప్రభాతవార్త

జలమండలిలో పనిచేసే కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వెంటనే జిఓ నెంబరు.14,60 అమలు చేయాలని కోరుతూ ఎండి దానకిషోర్‌కు జలమండలి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు నారాయణ వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిఓనెంబరు.14 ఆలస్యం కావడం వల్ల కార్మికులంతా తీవ్ర ఆందోళనకు గురౌతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక శాఖ పరిధిలో పనిచేసే కార్మికులకు జిఓనెంబరు.14 అమలువుతుందన్నారు. కేవలం జలమండలిలో అమలు కావడం లేదన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ.9000, 11000లకు బతకతం కష్టంగా ఉందన్నారు. మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని జిఓను అమలు చేయాలన్నారు. ఈ విషయంలో ఎండి సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారులతో, మంత్రితో మాట్లాడి త్వరగా పెంచే విధంగా కృషి చేస్తానన్నారి తెలిపారు. ఎండిని కలిసిన వారిలో జనరల్ సెక్రటరీ కిరణ్‌కుమార్, నాయకులు సురేష్, యాదగిరి, మహేష్‌రెడ్డి, కమలాకర్, అనిల్ బాలు, తాయర్‌లు ఉన్నారు.

చెస్‌తో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి : సందీప్‌నాయుడు

మెడల్స్ సాధించిన విద్యార్థులతో సందీప్‌నాయుడు తదితరులు

హైదరాబాద్, మే 4,ప్రభాతవార్త:

చెస్‌అడటం ద్వారా చిన్నారులు, విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి ,ఏకాగ్రత పెరిగి మెదడు చురుకుగా పనిచేస్తుందని ఏకాగ్ర చెస్ అకాడమీ నిర్వాహకులు కోచ్ సందీప్‌నాయకుడు అన్నారు. గురువారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ రోడ్‌నెం 10లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో సమ్మర్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమ్మర్ అయిపోయే వరకు ఈక్యాంపు ఏర్పాటు చేస్తున్నామని నిష్ణాతులైన కోచ్‌లచే కోచింగ్‌తోపాటు వారిలో మోటివేషన్ కలిగించి వారిలో ప్రతిభ వెలికితీస్తామన్నారు. ఏకాగ్రా చెస్‌అకాడమీద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అకాడమీ విద్యార్తులు అవార్డులు,రివార్డులు పొందారని ఆయన పేర్కొన్నారు.

ఇంట్లో , షాపులో షార్ట్‌సర్క్యూట్
-లక్షలాదిరూపాయల ఆస్తి నష్టం

నాచారం, మే 4 ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు ఓ ఇంట్లో, మరో షాపులో విద్యుత్ షాక్‌కు సంభవించి విలువైన వస్తువులు దగ్ధం అయిన సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్‌లో జరిగింది. పోలీసులు, బాదితుల కథనం ప్రకారం. మల్లాపూర్ గోకుల్‌నగర్‌లోని స్ట్రీట్ నెం.5లో గల ఏవీఎస్ నారాయణ ఇంట్లోని రెండో అంతస్తులో ఉన్న బెడ్‌రూంలోని ఓ ప్లగ్‌నుంచి విద్యుత్ షాక్ వచ్చింది. దీంతో మంటలు అక్కడ ఉన్న వస్తువులు కూడా అంటుకున్నాయి. ఆ సమయంలో ఇంట్లో అద్దెకు ఉండే బి.కమల తన కూతురు విదుల నిమిత్తం బయటకు వెళ్లారు. ఇంటి యజమాని చూసి ఫైర్ స్టేషన్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. కాని అప్పటికే విలువైన ఎలాట్రానిక్, నిత్యవసర వస్తువులు, కంప్యూటర్, టీవీ, ఫర్నిచర్ కూలిబూదిద అయ్యింది. సూమారు రూ.లక్షకు పైగా ఆస్తినష్టం వచ్చిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా మల్లాపూర్ ప్రధాన రోడ్డు మోడి అపార్ట్‌మెంట్ ఎదురుగా ఉన్న షేక్ తస్లీం కు చెందిన బెడ్ రిపేరింగ్ షాప్‌లో మిషన్‌లో నుంచి విద్యుత్ స్పార్క్ వచ్చింది. దీంతో బెడ్‌కు వాడే వస్తువులకు అకస్మాత్తుగా మంటలంటుకున్నాయి. యజమాని షేక్ తస్లీం ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను ఆర్పారు. సుమారు లక్షకు పైగా ఆస్తీ నష్టం వచ్చి ఉండవచ్చని బాదితుడు వాపో యాడు. ప్రభుత్వం తమకు సహాయం చేయాలని వారు కోరారు.

చీకటి దందాలో "పసిడి" మెరుపులు ..!

-నగరంలో యథేచ్ఛగా గోల్డ్ అక్రమ వ్యాపారం
-బ్లాక్ దందా చేస్తూ రెచ్చిపోతున్న వ్యాపారులు
-నిత్యం ఎయిర్‌పోర్టులో కిలోలకొద్ది బంగారం పట్టివేత
-నగరంలోని పలుదుకాణాల్లో సైతం తెల్ల కాగితాల్లోనే బిల్లులు

హైదరాబాద్,మే 4,ప్రభాతవార్త:

దేశంలో బంగారం మార్కెట్ రోజురోజుకూ ఎంతో అభివృద్ధి చెందుతుదో.. బ్లాక్‌మార్కెట్‌కు కూడా అదే విధంగా తరలిపోతుంది. దేశవ్యాప్తంగా టన్నుల కొద్దీ బంగారం బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుందనడానికి సాక్ష్యం పట్టుబడుతున్న అక్రమ గోల్డ్, బ్లాక్ మార్కెట్‌లలో, ట్రాన్స్‌పోర్ట్‌ల్లో,పోలీసుల తనిఖీల్లో కస్టమ్స్ అధికారులకు చిక్కుతున్న ఘటనలే. జీఎస్టీ అమలు తర్వాత బంగారంపై టాక్స్‌లు పెరుగడంతో వ్యాపారులు దొడ్డిదారిన జరిగే వ్యాపార లావాదేవీల వైపే మొగ్గుచూపుతున్నారు. ఎప్పటికప్పుడు నిఘా పెట్టి అక్రమంగా సాగుతున్న ఈదందాకు అడ్డుకట్ట వేయాల్సిన ఆదాయ,వాణిజ్యపన్నుల శాఖ అధికారులు తమకేమీపట్టనట్లుగా మొద్దు నిద్రను ప్రదర్శిస్తున్నారు. పోలీసులు కస్టమ్స్ అధికారులు బంగారాన్ని పట్టుకొని సంబంధింత వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కానీ ఆయా పన్నుల శాఖాధికారులు మాత్రం వ్యాపార సముదాయాల్లో తనిఖీలు నిర్వహించిన దాఖలాలైతే కనిపించడం లేదు. ఆయా శాఖల అధికారులు ఖచ్చితమైనకార్యాచరణలోకి దిగితే ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖజానాలోకి చేరే అవకాశాలున్నాయి. బంగారు ఆభరణాల డిమాండ్ ఉండటంతో పాటు చాలామంది పసిడిని స్థిరాస్తిగా కూడా భావిస్తారు. పెద్దపెద్ద వ్యాపారులు బంగారం నిల్వలు ఉంచి వ్యాపారం చేస్తుంటారు. ఆభరణాల కొనుగోలుకు ప్రత్యేక సీజన్‌లు ఉన్నప్పటికీ బిస్కెట్‌లు. బ్రిక్‌లకు ప్రత్యేక సీజన్‌లు అంటూ ఉండవు. డిమాండ్ ఉండటంతో చాలామంది కొనుగోలు దారులు నిల్వ చేసుకుంటున్నారు. జిఎస్‌టి అమల్లోకి వచ్చాక బంగారం పన్నుల సమీకరణాలు మారాయి. అప్పటివరకు 1.2శాతం ఉన్నటప్పటికీ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ప్రవేశపెట్టడం ద్వారా దానివిలువ 3శాతానికి పెరిగింది. పన్ను లు చెల్లించి బంగారం కొనుగోలు చేసే కంటే చీకటి వ్యాపారం చేయటానికి వ్యాపారులు అసక్తి చూపుతున్నారు. బంగారంపై 3శాతం పన్ను చెల్లించేక న్నా..రశీదులు లేకుండా కొనుగోలు చేయడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారు.

యథేచ్ఛగా దందా..

బంగారం బ్లాక్‌మార్కెట్ వ్యాపారం నగరంలో యథేచ్ఛగా జరుగుతోంది. చిన్నచిన్న ఆభరణాల షాపుల నుండి ఎగుమతి దిగుమతి వ్యాపారుల వరకు ఇందులో ఈబ్లాక్‌మార్కెట్‌లోనే నిమగ్నమై ఉన్నారు. నగరంలో దాదాపు 1500 జ్యువెల్లరీ షాపులున్నాయి. ఏదాదికి గ్రేటర్‌లో టన్ నల కొద్ది పసిడి వ్యాపారం సాగుతోంది. ఎంత బిజినెస్ నమోదైతుందనేది తెలుసుకోవాల్సిన ఆదాయ,వాణిజ్యపన్నుల శాఖాదికారులు అటువైపు దృష్టి సారించడం లేదు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు చెన్నై,ముంబై, కోల్‌కతా ద్వారా బంగారం ఇక్కడి బడా వ్యాపారుల వద్దకు రావడం అక్కడి నుండి సికింద్రాబాద్ పాట్ మార్కెట్‌తోపాటు పాతబస్తీలోని చార్‌కమాన్, ఛెలాపురా, పేట్లబురుజు, ఖిల్వత్ ప్రాంతాల్లో ఉన్న స్వర్ణకారుల వద్దకు చేరి వాటికి డిజైనింగ్ చేసి నగరంతోపాటు ఇతర రాష్ట్రాలు నగరంలో ఉన్న షాపులకు తరలి వెళ్తుంది. ఎన్నో ఏండ్లుగా ఈఅక్రమ దందా కొనాసాగుతున్నా జీఎస్టీ పన్నురేట్లు పెరిగిన తర్వాత తీవ్రరూపం దాల్చింది. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది.

8న ఉజ్జయిని మహాకాళి ధర్మకర్తల ప్రమాణ స్వీకారం
: మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్,మే 4 ప్రభాతవార్త: హైదరాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాలి ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణీ స్వీకారం ఈ నెల 8వ తేదీన నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమలు,సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో ఆలయ నూతన కమిటీ ప్రతినిధులు మంత్రి తలసానిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు మంత్రికి శాలువకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన జరిగే ప్రమాణ స్వీకారం మహోత్సవ వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో ఆలయ ప్రతినిధులు మహేశ్, కిషోర్, లావణ్య, క్రిష్ణ, జగదీశ్, ప్రసాద్, వర్మ, మహేశ్, నార్ల దీపక్ తదితరులు పాల్గొన్నారు.

'మనం మారాలి' సామాజిక పరివర్తన నాటకం

నాంపల్లి, మే 4 ప్రభాతవార్త : నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళలశాఖకు చెందిన ఎంపిఏ రెండవ సంవత్సరం విద్యార్థులచే సరూర్‌నగర్ సింగరేణి కాలనీలో గురువారం చెరుకు నవీన్, డా. బి.హెచ్.పద్మప్రియ దర్శకత్వంలో ప్రదర్శించిన మనం మారాలి సామాజిక పరివర్తన నాటకం (కమ్యూనిటీ ప్లే) సందేశాత్మకంగా చూపర్లను ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింపజేసింది. జంటనగ

భక్తుల కోరిన కోరికలు తీర్చే అమ్మ బల్కంపేట ఎల్లమ్మ

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డినగర్, మే 4, ప్రభాతవార్త

భక్తుల కోరిన కోరికలను తీర్చే అమ్మవారు బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం బల్కంపేట ఆలయం వద్ద నిర్మించిన షాపులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథి గా విచ్చేసి దాతలతోకలిసి ప్రారంభించారు. ముం దుగా మహిళలు మంత్రికి మంగళ హారతులతో స్వాగతం పలికారు. షాపులను ప్రారంభించిన అనంతరం పక్కనే నిర్మాణం జరుగుతున్న మల్లి లెవెల్ పార్కింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను మరింత వేగవంతం చేసి 5 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమ్మవారికి భక్తులు మొక్కుల రూపంలో సమరి ప్పించుకున్న బంగారం, వెండిని అమ్మవారి కోసం వినియోగిం చడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అమ్మవారి ఆలయం వద్ద అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరి గిందని తెలిపారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు వివ రించారు.

అనంతరం ఆలయం వద్ద కొబ్బరికా యలు, పూలు, ఇతర పూజా సామాగ్రి అమ్ము కొనే చిరు వ్యాపారుల కోసం దాతల సహకారంతో 32లక్షల రూపాయల వ్యయంతో 34 షాపులను నిర్మించి ఎలాంటి అద్దె లేకుండా కేటాయించనట్లు తెలిపారు.

ఇవే కాకుండా ఆలయంలో ప్రసాదాల తయారీ కోసం మొడ్రన్ కిచెన్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మల్లి లెవెల్ పార్కింగ్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ఆలయం ముందు రెండు భారీ రేకుల షెడ్డులను నిర్మించడమే కాకుండా రోడ్లను ఎంతో అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు హారతితోమ స్వాగతం పలుకుతున్న మహిళలు

అమ్మవారికి బంగారు కిరీటం..

2 కిలోల 200 గ్రాముల బంగారంతో అమ్మ వారికి కిరీటం, పాదాలు, చేతులు తదితర ఆభర ణాలు చేయంచడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఆలయ ప్రధాన ద్వారం తలుపులకు వెండి తాపడం చేయించనున్నట్లు తెలిపారు.

వైభవంగా అమ్మవారి కళ్యాణ మహోత్సవం..

అమ్మవారి కళ్యాణాన్ని వచ్చే నెల 20వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు సుబ్బరాజు, సుబ్బారావు, దేవాదాయశాఖ రీజనల్ కమీషనర్ రామకృష్ణ, అసిస్టెంట్ కమీషనర్ కృష్ణ, ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, కార్పోరేటర్ సరళ, మాజీకార్పోరేటర్ నామన శేషుకుమారి, ఈఓ అన్నపూర్ణ, ప్రవీణ్‌రెడ్డి, కిరణ్ తదితర దాతలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేవనార్ అంధుల పాఠశాలలో నిర్వహించిన చెస్‌పోటీల్లో తిలకిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

దేవనార్‌లో ముగిసిన అంధుల చెస్ పోటీలు

16 రాష్ట్రాల నుంచి 250 మంది క్రీడాకారులు హాజరు

ప్రతిభ కనబర్చిన చిన్నారులకు బహుమతులు అందించిన హర్యానా గవర్నర్ బండారు

బేగంపేట మే 4,ప్రభాతవార్త : బేగంపేట మయూరి మార్గ్ లోని దేవనార్ ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్ లో ఫిడే రేటింగ్ నేషనల్ ఓపెన్ ఛెస్ టోర్నమెంట్ లో అంధులు అద్భుతమైన ప్రతిభ కనబర్చారు.10వ హైదరాబాద్ ఫైడ్ రేటింగ్ ఛెస్ టోర్నమెంట్ ఫర్ విజువల్లీ ఛాలెంజ్‌డ్2023 ముగింపు వేడుకలు గురువారం ఘనంగా ముగిసాయి.ఈ ముగింపు వేడుకలకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దేవనార్ అంధుల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ పోటీలలో 250మందికి పైగా జాతీయ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తొమ్మిది రౌండ్లు ఆడి తమ ప్రతిభా పాటవాలు ప్రదర్శించారు.ఆఖరి రౌండు పూర్తయ్యేసరికి అద్భుతంగా ప్రతిభ ప్రదర్శించిన వారికి దేవనార్ ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్ బహుమతులు ఇవ్వడం జరిగింది.తమిళనాడుకు చెందిన మారిముత్తు ప్రథమ బహుమతి విజేత కాగా ద్వితీయ బహుమతి డిల్లీకి చెందిన సోమేందర్,తృతీయ బహుమతి విజేత మహారాష్ట్రకు చెందిన శిరీష్ పాటిల్ మరియూ చక్ 7టి ప్రతిభ కనబర్చిన ఇరవై మందికి ప్రత్యేక బహుమతులను అందించారు.ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ అంధులు అద్భుతంగా చదరంగం ఆటను ఆడటం చాలా ఆశ్చర్యాన్ని కల్గించిందన్నారు.ఇలాగే ఈ క్రీడాకారులు మరింత బాగా తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుని దేశానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆయన అభిలషించారు.ఈ చదరంగా పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన 250మంది క్రీడాకారులకు మరియూ వారితో వచ్చిన సహాయకులకు ఉచిత వసతి మరియూ భోజనాలను దేవనార్ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో దేవనార్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ సాయిబాబాగౌడ్,జ్యోతి గౌడ్ విజేతలకు బహుమతులను అందించే కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.

మల్లిఖార్జున్ నగర్‌లో ఎమ్మెల్యే కాలేరు పాదయాత్ర

హైదరాబాద్, మే 4,ప్రభాతవార్త:

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గురువారం బాగ్‌అంబర్‌పేట్ డివిజన్, మల్లికార్జున్‌నగర్ లో పాదయాత్ర నిర్వహించారు. డివిజన్‌లోని శివాలయం నుంచి పాదయాత్ర ప్రారంభించి క్షేత్ర స్థాయిలో వివిధ గల్లీలు, బస్తీలగుండా పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రజల సంక్షేమంకోసం అనేక పతకాలు అమలు చేస్తున్నా రన్నారు. తెలంగాణ ప్రజలకు గతంలో ఎన్నడూ లేని సౌకర్యాలు కల్పించి వారి సంతోషం కోసం పాటుపడుతున్నారని పేర్కొన్నారు.ఆపై ఎమ్మెల్యే ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి బస్తీ వాసు లకు వివరించి, లబ్దిదారులకు అవి అందుతు న్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

మల్లికార్జు నగర్‌లో వరద నీరు డ్రైనేజీ నీరు కలిసి పోవడం వల్ల చాలా సమస్యలు కలుగుతున్నాయని ప్రజ లకు తెలుపగా.. వెంటనే దీని పరిష్కారానికి రెండుపైప్‌లైన్లు వేసేవిధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ప్రజలు కోరినట్లు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని అధికారు లను ఆదేశించారు. ఈకార్యక్రమం లో జిహెచ్ఎంసి డిఈ సువర్ణ, ఏఈ నిఖిత, విద్యుత్‌శాఖ అధికారి వెంకటరామిరెడ్డి, బాగ్ అంబర్‌పేట్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్ర మోహన్, పార్టీ నాయకులు మిరియాల రవీందర్, ఆప్రోజ్ పటేల్, కంచె మహేష్, రమేష్ నాయక్, నర్సింగరావు,కమలాకర్,రాజేష్, బాలరాజు, శ్రీహరి, నరహరి, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎన్‌సీఎల్ నార్త్ కాలనీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే.

కొంపల్లి,మే4 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూ కాలనీ లోని సాయిబాబాను గురువారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాయి బాబా ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న శౌచాలయాలను స్థానిక బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని స్థానికు శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ఆలయాలకు గులాబీ రంగులు వేసి కబ్జా చేయాలని చూస్తున్నారని, ఆలయాల జోలికి వస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, బీజేపి నాయకులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సెల్ఫీ మోడల్స్

మౌనిక కుటుంబానికి ఆర్థిక సహాయం..

బేగంపేట మే 4,ప్రభాతవార్త జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం కారణంగా ఇటీ వల కురిసిన అకాల వర్షానికి కళాసీ గూడాలో నాలాలో పడి మృతి చెందిన మౌనిక కుటుంబానికి రాంగోపాలోపేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ రూ 51,000లు తన సొంతంగా ఆర్థిక సహాయం అందించారు.గురువారం వారి ఇంటికి వెళ్లిన కార్పోరేటర్ మృతురాలి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మౌనిక మృతితో ఆ కుటుంబం తీవ్ర విషా దంలో మునిగిపోయిందని,వారికి అండ గా నిలిచేందుకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించానని కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ అన్నారు.

సికింద్రాబాద్‌లోని ఉగ్రనరసింహస్వామి దేవాలయంలో స్వామివారి జయంతి వేడుకల్లోపాల్గొన్న శ్రీధర్, రాజగోపాల్, సుధాదేవి,అంజలిదేవి తదితరులు

బండరాయితో మోది వ్యక్తి దారుణహత్య

జవహర్‌నగర్, మే 4, ప్రభాతవార్త : ఓ వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు గొంతు నులిమి, తలపై బండరాయితో మోది దారుణంగా హత్య చేసిన సంఘటన గురువారం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... నెల్లూరుకు చెందిన పొదలకూరు సురేష్ (40) కౌకూర్ లోని రాగం నాగేందర్ వద్దకు వచ్చి తాను రిసాల బజార్లో ఉంటున్నానని, కుటుంబ సబ్యులు వస్తారని, తనకు ఇల్లు అద్దెకు కావాలని, కోరాడు. దీంతో నాగేందర్ తన ఇంటి పక్కనే ఉన్న మరో ఇంట్లో ఓ పోర్షన్ సురేష్ కు అద్దెకిచ్చాడు. సురేష్ ఆ ఇంట్లో ఉంటూ సమీపంలోని జనప్రియ అపార్ట్‌మెంట్‌లో పెయింటింగ్ పనులు చేస్తూ ఉంటున్నాడు. కాగా రోజు తన స్నేహితులతో మద్యం సేవిస్తూ ఇబ్బంది కలిగిస్తుండడంతో స్థానికులు నాగేందర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో నాగేందర్ తన ఇంటిని ఖాళీ చేయించి సురేష్‌కు అడ్వాన్స్‌ని తిరిగి ఇచ్చాడు. గురువారం ఉదయం కౌకూర్‌లోని కిందిబస్తీ హనుమాన్ టెంపుల్ వద్ద సురేష్ అనుమానాస్పదంగా రక్తపు మడుగులో ఉండడానికి గమనించిన స్థానికులు జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సురేష్ మెడకు టవల్ బిగించి, గొంతు నులిమి ఆపై బండరాయితో తలపై మోది హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వార్డును రప్పించి ఆధారాలు సేకరించారు. పోలీసులు ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

తాగిన మైకంలో యువకుడి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, మే 4 ప్రభాతవార్త: తాగుడుకి బానిసై ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొన్ని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘ టన గురువారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... కుంటి శ్రీకాంత్(32) భార్య రజిత, ఇద్దరు పిల్లలతో కలిసి భాగ్యలక్ష్మీ కాలనీలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. రెండు రోజుల క్రితం భార్య రజిత తన సొంత గ్రామమైన మెదక్ జిల్లాలోని గోమారం గ్రామానిక ఒక వేడుకకు పిల్లలతో కలిసి వెళ్ళింది. ఈ క్రమంలో శ్రీకాంత్ ఒక్కడే ఇంట్లో ఉం టూ అదే పనిగా మద్యం సేవించిన మత్తులో రాత్రి సమయంలో ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మరుసటి రోజు ఉదయం శ్రీకాంత్ అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని తలుపు తట్టగా ఎంతకీ తీయకపోవడంతో కిటికీలోంచి చూడగా ఫ్యాన్‌కు వేలాడు కనిపించాడు. ఈ సమాచారాన్ని పేట్‌బషీరాబాద్ పోలీసులకు అందించగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వృద్ధుడు మృతి

నాంపల్లి, మే 4 ప్రభాతవార్త : హైదరాబాద్ (నాంపల్లి) జీఆర్‌పి పరిధి లోని లింగంపల్లి చందానగర్ రైల్వేస్టేషన్ల మధ్య ఒక గుర్తుతెలియని రైలు పట్టాలు దాటుతున్న వృద్ధుడుని ఢీకొనగా అక్కడికక్కడే మృతిచెందాడు. హైదరాబాద్ జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 10గంటల సమయంలో లింగంపల్లి చందానగర్ రైల్వే స్టేషన్ల మధ్య కిలోమీటరు నంబరు 162/20 డౌన్‌లైన్‌లో వేగంగా వస్తున్న రైలును గమనించక పట్టాలు దాటుతున్న వృద్ధుడిని గుర్తుతెలియని రైలు ఢీకొనగా తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 60-65 సంవత్సరాలు. ఎత్తు 5.5అడుగులు. గుండ్రటి ముఖం, తెలుపు రంగు, నలుపు తెలుపు ఎరుపు జడలమాదిరి తలవెంట్రుకలు, కడుపుమీద పుట్టుమచ్చ ఉన్నాయి. మృతుడు నిలువు-అడ్డం నల్లనిగీతల గోధుమరంగు టీషర్టు, హాఫ్ బనియన్, ప్యాంటు, నీలంరంగు పుల్‌డ్రాయర్ ధరించి ఉన్నాడు. మృతుడి శవానికి పంచనామాచేసి ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచినట్లు, మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే జీఆర్‌పి నాంపల్లి హైదరాబాద్ ఫోన్ నంబరు 040-23202238, హెడ్‌కానిస్టేబుల్ మొబైల్ నంబరు 9848816334లో సంప్రదించవచ్చునని తెలిపారు.

జువైనల్ హోం నుంచి బాల నేరస్తుడు పరారీ

జీడిమెట్ల, మే 4 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నియోజక వర్గంలోని గాజులరామారం బాల నేరస్తుల ప్రత్యేక జువైనల్ హోం నుంచి ఓ బాల నేరస్తుడు నిర్వాహకుల కళ్లుగప్పి తప్పించుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం రంగారెడ్డి జిల్లా కొత్తపేట మండలం మార్గదర్శి కాలనీకి చెందిన దాసరి బాలస్వామి కుమారుడు ఆంజనేయులు(16) పలు దొంగతనాల కేసులో నేరస్తుడు. ఇతడు గతంలో సైదాబాద్ జువైనల్ హోంలో 8నెలలు శిక్షను అనుభవించి గత సంవత్సరం నవంబర్‌లో గాజులరామారం జువైనల్ హోంకు మార్చారు. అయితే ఇటీవల పెట్రోల్ బంకు ఏర్పాటుకు ప్రహరీ గోడను కూల్చివేసిన అనంతరం తిరిగి నిర్మించకపోవడం, భద్రతా లోపం కారణంగా అధికారుల కళ్ళు గప్పి బాలనేరస్తుడు తప్పించుకు పారిపోయాడు.

మూడవ అంతస్తు నుంచి పడి కార్మికుడి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, మే 4 ప్రభాతవార్త : సెంట్రింగ్ పని చేస్తూ భవనం మూడవ అంతస్తు నుంచి కిందికి జారి పడటంతో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఓ కార్మికుడు సంఘటన స్థలంలోనే మృతి చెందిన సంఘటన రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కాంత్ కథనం ప్రకారం.... ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రాజేంద్రనాయక్ (32) బతుకు దెరువు కోసం రాజేంద్రనగర్ వచ్చాడు.కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.కాగా గురువారం ఉదయం మాణిక్యమ్మకాలనీలోని ఓభవనం మూడవ అంతస్థులో సెంట్రింగ్ పనులు చేస్తున్నాడు. అదే సమయంలో రాజేంద్రనాయక్‌కు ఫిట్స్ రావటం తో అదుపు తప్పి కింది పడటంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రాజేంద్రనాయక్ మృత దేహాని ంన స్వాదీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.చని పోయిని రాజేంద్ర నాయక్‌కు భార్య, పిల్లలు కలరు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, మే 4 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఓ వ్యక్తి ఆత మ్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.....సఫీ కాలనీకి చెందిన షహీద్ ఖాన్ (38) లేబర్‌గా పని చేస్తున్నాడు.గత కొంత కాలంగా షహీద్‌ఖాన్ ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నాడు.కాగా షహీద్‌ఖాన్ గురువారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత మ్మహత్యకు పాల్ప డ్డాడు. మృతి చెందిన షహీద్ ఖాన్‌కు భార్య,కొడుకు,కూతురు కలరు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం..

సంజీవరెడ్డి నగర్, మే 04, ప్రభాతవార్త : సంజీవరెడ్డినగర్ పోలీస్ స్టేషన్ పరిధి గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయ్యింది. ఇన్స్‌పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం కళ్యాణ్ నగర్ ఫేస్ 3లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయ్యిందని, అతని వయసు సుమారు 35 సంత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండవచ్చని, ఎత్తు 5.6 రంగు తెలుపు హిందూ మతం అయినట్టుగా సంజీవరెడ్డినగర్ పోలీసులు గుర్తించారు. ఎవరైనా గుర్తించినట్లైతే పోలీసులను ఆశ్రయిం చాలని ఇన్స్‌పెక్టర్ సైదులు, సబ్ ఇన్స్‌పెక్టర్ బాలరాజు కోరారు.

ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవాలు

యూసుఫ్‌గూడ, మే 4, ప్రభాతవార్త : బోరబండ స్వరాజ్‌నగర్‌లోని హరిహరక్షేత్ర దేవస్థానంలో శ్రీస్వయంభూ శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 6వతేది శనివారం వరకు ఈఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి కల్వల సత్యనారయణ రావు తెలిపారు. గురువారం ఉదయం నుంచే స్వామివారికి సుప్రభాత సేవ, మంగళశాసనం, శోభాయాత్ర, విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, దీక్షాస్వీకారం, మహా కుంభస్థాపన, అగ్నిప్రతిష్ట, మూర్తి మంత్రం, మూలమంత్ర హోమములు, ధ్వజారోహనం, బలిహరణం, ఆరగింపు సేవా, తీర్థప్రసాదములు, సామూహికంగా శ్రీవిష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం, దేవాతాహ్వానం, బలిహరణం, భేరిపూజహోమము, ఎదుర్కోళ్ళ ఉత్సవం, కుంకుమ పూజ, మంత్ర పుష్పం, తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

అధికారులతో మాట్లాడుతున్న హియాత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి

'పబ్లిక్ కాంటాక్ట్'లో అధికారులు పాల్గొనాలి : కార్పొరేటర్

హైదరాబాద్, మే 4 ప్రభాతవార్త: ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు అన్నిశాఖల అధికారులు రావాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ డిమాండ్ చేశారు. 'పబ్లిక్ కాంటాక్ట్' పేరు మీద ఒకరిద్దరూ అధికారుల వచ్చి బస్తీలు తిరిగి చేతులు దులుపుకుంటే సరిపోదన్నారు. బుధవారం డివిజన్‌లోని స్ట్రీట్ నెంబరు 9లో ఒకరిద్దరూ అధికారులు, బస్తీవాసులతో కలిసి ఆమె పాదయాత్ర నిర్వహించారు. పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్, ట్రాఫిక్, కుక్కలుపట్టేవారు, విద్యుత్ తదితర శాఖల అధికారులు ఎక్కడ ఉన్నారని ఆమె నోడల్ ఆఫీసర్ పేర్రాజును ప్రశ్నించారు. దీంతో వారు ఈ నెల 10,11,12 తేదీలలో అన్ని శాఖల అధికారులతో కలిసి పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో జిఎంసిహెచ్ డిప్యూటి కమిషనర్ వేణుగోపాల్, బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

వరద నీటి కాలువలకు నిధులు కేటాయించండి: కార్పొరేటర్

జడ్సి మాలతికి వినతి పత్రం అందిస్తున్న కార్పొరేటర్

అల్వాల్, మే 4 ప్రభాతవార్త: అల్వాల్ సర్కిల్ మూడు డివిజన్లు పరిధిలో వరద నీటి కాలువలు నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కార్పొరేటర్ జితేందర్‌నాథ్ జడ్సి మమతను కోరారు. గురువారం జడ్సిని అమె కార్యాలయంలో కలుసుకున్న ఆయన ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇచ్చిన వరదనీటి కాలువలు నిర్మాణానికి సంబంధించిన వినతి పత్రాన్ని కార్పొరేటర్ అందించారు. అభివృద్ధి పనులు నిధులు కోసం ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను జడ్సి అదేశించినట్లు జితేందర్‌నాథ్ తెలిపారు. దశాబ్దాలు క్రితం ఏర్పాటు చేసిన కచ్చా నాలాల పై ఇప్పటికి కొన్ని ప్రాంతాలులో ఆదారపడాల్సి వస్తోందని పేర్కొన్నారు. జనాభా భారీగా పెరిగిన నేపథ్యంతో శాస్వత ప్రాతిపదికతన నాలాలు అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ చిన్నారెడ్డి డిఇ మహేష్ బిఆర్ఎస్ నేతలు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపడతాం : కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్, మే 4 ప్రభాతవార్త: ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపడతామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. బిహెచ్ఇఎల్ క్వార్టర్స్ నుంచి వెంకటరమణ కాలనీ వరకు 2.20 కోట్లుతో బాక్స్ డ్రైన్ నిర్మాణం కొరకు నిధులు మంజూరయ్యాయి. కాలనీ వాసులుతో కలిసి బుధవారం కార్పొరేటర్ బాక్స్ డ్రైన్ నిర్మాణానికి సంబంధించి చర్చించారు. డ్రైన్ నిర్మాణ ప్రాంతాలుపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో చర్చించిన తరువాత తుది నిర్ణయం తీసుకుంటామని శాంతి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇఇ రాజు, డిఇఇ ప్రశాంతి, కవిత, అరవింద్, అశ్విన్, కిషోర్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ డాక్టర్ శోభారాజు ఆధ్వర్యంలో మహానగర సంకీర్తన

చిక్కడపల్లి, మే 4ప్రభాతవార్త: పద్మశ్రీ డాక్టర్ శోభారాజు స్థాపించిన అన్నమాచార్య భవనావాహిని ఆధ్వర్యంలో మే 6న తాళ్ళపాక అన్నమాచార్యులవారి 615వ జయంతి సందర్భంగా 'మహానగర సంకీర్తన' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు పిఆర్వో గోరింట్ల రమణ వివరించారు. ఆ రోజు ఉదయం 7 గంటలకు ట్యాంక్‌బండ్‌పై ఉన్న అన్నమాచార్యుల వారి విగ్రహం వరకు 'మహానగర సంకీర్తన' ఉంటుందని, సాందిప్ వెంకటేశ్వరస్వామి వేషధారణలో, మానస పటేల్ అన్నమయ్య వేషధారణతో విద్యార్థులు, భక్తులందరితో అన్నమయ్య విగ్రహం వద్దకు చేరుకుని అక్కడ 'అన్నమయ్య గోష్ఠిగానం' ఉంటుందన్నారు. ప్రముఖ కళాకారుడు నిహాల్, వేణు శ్రీరంగం, మానస ఆచార్య, అన్నమాచార్య భవనావాహిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంకీర్తనలు ఆలపిస్తారన్నారు. ముఖ్య అతిథులుగా త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామివారు, భారతీయంవ్యవస్థాపకులు జి.సత్యవాణి పాల్గొంటారన్నారు.

నేటి నుంచి సైకాలజిస్టుల అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సైఫాబాద్, మే 4 ప్రభాతవార్త: తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ నెల 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ తెలిపారు. 5వ తేదీన అన్ని జిల్లాల్లో ఆవిర్భావ దినోత్సవ ప్రారంభవేడుకులు, 6వ తేదీన పోస్టర్ ప్రజెంటేషన్, 7వ తేదీన వీడియో ప్రజెంటేషన్‌లలో సంఘ సభ్యులకు పోటీలకు నిర్వహిస్తామన్నారు. బుధవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 8, 9 తేదీలో మానసిక సమ్యలపై ఉచిత కౌన్సిలింగ్ అందజేస్తామని, 12వ తేదీన 'సైకాన్-2023' పేరిట ముగింపు సమావేశం హైదరాబాద్‌లో జరుగుతుందని తెలిపారు. అసోసియేషన్ ఆవిర్భవించిన ఆరేళ్లుగా సైకాలజిస్టుల అభివృద్ధే ధేయ్యంగా పనిచేస్తున్న ఏకైక సంస్థ తమ అసోసియేషన్ అని, సైకాలజిస్ట్‌లలో ఒక భద్రతాభావం, భరోసా కల్పించడం జరిగిందన్నారు. సైకాలాజిస్ట్‌లకు నైపుణ్యాభివృద్ధికిగాను జాతీయ, అంతర్జాతీయ శిక్షకులచే నిరంతం కౌన్సిలింగ్‌లలో శిక్షణ ఇవ్వడం జరిగిందని, కౌన్సిలింగ్‌లలో వినూత్న ప్రక్రియలను ఆవిష్కరించడం వివిధ చికిత్సా పద్ధతులపై శిక్షణ ఇచ్చామన్నారు. రాష్ట్రంలో యువత మార్పు కోసం ఎంపిక చేసిన డిగ్రీ, ఇంజనీరింగ్, పిజి కళాశాలలో రెండున్నర లక్షల మంది విద్యార్థులలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కరోనా వైరస్‌పై ప్రజల్లో ఉన్న ఆందోళనలు, వత్తిళ్లు ఏవిధంగా అధిగమించాలో, తీసుకోవలిసిన జాగ్రత్తలపై ఉచితంగా సైకాలజిస్ట్స్‌లతో ఫోన్, వీడియో కౌన్సిలింగ్ 2,500 మందికి ఇవ్వడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో 20కిపైగా మానసిక సమస్య నివారణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 15,000 మందికి ఆత్మహత్యల నివారణకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తమ సంఘం సూచినల మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో, పోలీస్ స్టేషన్‌లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, బస్తీ దవాఖానాల్లో, జిల్లా ఆసుపత్రులలో, నవోదయ విద్యాలయాల్లో సైకాజిస్టులను నియమించడం జరిగిందన్నారు. సైకాలజిస్టుల కౌన్సిల్ ఏర్పాటు చేయాలని రాంచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉదాసీన్ మఠంలో నేడు ఘనంగా వేద పాఠశాల,

యజ్ఞశాల, గోశాలకు శంకుస్థాపన : ఎమ్మెల్యే

మూసాపేట, మే 4, ప్రభాతవార్త : కూకట్‌పల్లి 540 ఎకరాల ఉదాసీన్ మఠంలో నేటి(శుక్రవారం) ఉదయం 11.05 గంటలకు కెపిహెచ్‌బి మెట్రో పిల్లర్ 760వద్దగల అల్లూరి సీతారామరాజు విగ్రహం ఎదురుగా సంత్ నవాస్ వేదపాఠశాల, యజ్ఞశాల, గోశాలకు మహంత్ రఘు మునీజి ఆధ్వ ర్యంలో శంకుస్థాపన నిర్వహిచనున్నట్లు కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధ వరం కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే మహత్తర ఘట్టంగా ఇది ఉంటుందని అన్నారు. ఒకప్పుడు కూకట్‌పల్లిలో మునులు తపస్సు చేసిన ఆనవాళ్లు కూడా ఉన్నాయని, ఇటువంటి పవిత్ర క్షేత్రంలో ఎన్నో అద్భుతమైన కట్టడాలు, నిత్యం వేల మంది భోజనాలు ఉద్యానవనాలు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం అంతేకాకుండా యాగశాలలు, యోగా కేంద్రాలు ప్రత్యేకంగా నెమళ్ళకు పార్కులు, కోనేరులు ఇలా ఈ 540 ఎకరాల స్థలంలో ఉదాసీన్ మఠంవారు నిర్మాణానికి పూనుకున్నారని భవిష్యత్తులో ఇది ఒక గొప్ప పర్యాటక ప్రాంతంగా మారబోతుందని దానికి అంకురార్పణ నేడు జరుగుతుందని ప్రజలందరూ విచ్చేసి ఈ యజ్ఞంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించాల్సిందిగా ప్రజలకు తెలిపారు.

నేడే మహాబోధి బుద్ధవిహార్‌లో బుద్ధ పౌర్ణమి

కంటోన్మెంట్,మే 4 ప్రభాతవార్త: బుద్ధపౌర్ణమి మహోత్సవాలను పురస్కరించుకొని సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని మహాబోధి బుద్ధవిహార్ లో బుద్ధ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు బిక్షుసంఘ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కపిల్‌చిట్‌ఫండ్ చైర్మన్ వామన్ రావ్ ముఖ్య అతిథిగా పాల్గొనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తిచేశారు.

అడ్డగుట్ట మహిళకు దళితరత్న అవార్డు

అడ్డగుట్ట, మే 4 ప్రభాతవార్త: అడ్డగుట్టలోని రియోపాయింట్ సమీపం లో నివాసం ఉంటున్న జాతీయ మహిళా అధ్యక్షురాలు మొదుగు ఇందిరకు రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డును ప్రదానం చేసింది. ఈ సందర్భంగా గురువారం మాదిగ రాజకీయ పోరాట సమితి నాయకుడు బి.ఎన్.రమేశ్ కుమార్ మాదిగ ఇందిరకు శాలువకప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ దళిత ఎస్సీ,ఎస్టీ అణగారిన వర్గాల ఽసంక్షేమం కోఽసం, దళితుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. తన సేవలను గుర్తించి ముఖ్య మంత్రి కేసిఆర్ సూచనల మేరకు తనకు దళిత రత్న అవార్డు అందజేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్ యక్రమంలో దళిత సంఘాల నేతలు ఎం.లాదర్, ఇస్లాముద్దిన్, కుశల్,వెలన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ పార్టీ : గొట్టిముక్కల వెంగళరావు

మూసాపేట, మే 4, ప్రభాతవార్త : నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్, పిసిసి సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన సాయంత్ర 3గంటలకు ఛలో సరూర్‌నగర్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిరుద్యోగులకు అండగా నిరుద్యోగ నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ పాల్గొంటారని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని యువకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఐఎన్‌టియుసి నాయకులు, అభిమానులు యూత్ కాంగ్రెస్ నాయకలు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మహిళా నాయకురాళ్ళు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సిఎం కెసిఆర్ బూటకపు వాగ్దానాలను ప్రజలు నమ్మరు

-బిజెపి సీనియర్ నేత సూర్యనారాయణశర్మ

చిక్కడపల్లి, మే 4ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ మూడవసారి తిరిగి అధికారంలోకి రావడానికి లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ఎరగా చూపిస్తోందని బిజెపి పార్టీ రాష్ట్ర సీనియర్ నేత గానుకపాటి సూర్య నారాయణశర్మ విమర్శించారు. అడిక్‌మెట్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ పథకాల పేరుతో పేదలకు ఒరిగిందేమి లేదన్నారు. తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి సిఎం కెసిఆర్ ఆచరణసాధ్యంకాని హామీలను గుప్పించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బిజెపికి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఈ విధంగా హామీలను గుప్పిస్తున్నారని అన్నారు. ప్రజల కష్టాలను పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని కంచె చేనుమేసింది అన్నట్లుగా రాష్ట్రంలో పరిపాలన సాగుతోందని మండి పడ్డారు. కెసిఆర్ సిఎంగా 9 ఏండ్ల పరిపాలనలో ప్రజలు అనేక కష్టనష్టా లను అనుభవించారని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరోసారి రాష్ట్ర ప్రజలను వివిధ రకాల హామీలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళను ఇస్తామని చెబుతున్నారని, ప్రజలు ఇటుంటి బూటకపు మాటలను నమ్మవద్దని, కెసిఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలుకు నోచుకోలేదని అన్నారు.

'భారతీయం' పేరుతో ప్రపంచ నృత్య ఉత్సవాలు

చిక్కడపల్లి, మే 4 ప్రభాతవార్త: దేశ సమైక్యత సమగ్రతలకు సంప్రదాయ శాస్త్రీయ కళలు,ప్రతీకలు అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. కథక్ కళాక్షేత్ర అధినేత పండిట్ అంజు బాబు ఆధ్వర్యంలో 'భారతీయం'పేరుతో ప్రపంచ నృత్యఉత్సవాలు అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమైనాయి. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సహకారంతో శ్రీత్యాగరాయ గానసభలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఒలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా వకుళాభవరణం కృష్ణమోహన్‌రావు హాజరై నర్తకీమణులను సత్కరించారు. భరతనాట్యంను నిర్మల ప్రభాకర్ శిష్యులు ఐశానీ రావు, చిన్మయి, శరీక్షన్, కూచిపూడి నృత్య ప్రదర్శనలో మృణాళిని సాలాది శిష్యులు, మాస్టర్ ఇషాన్ సాలాది అద్భుతంగా ప్రదర్శన నిర్వహించారు. ఆంధ్రనాట్యంను స్వాతిక పెన్న, కథక్‌ను పండిట్ అంజు బాబు శిష్యులు అచ్యత మానస, ఇషిత గుప్త, కైవల్య, నందిని, ప్రార్థన రథిక్, పేరిణి నాట్యంను డాక్టర్ పేరిణి కుమార్ శిష్యులు మాస్టర్ సాయివేదాంత అద్భుతంగా నృత్య ప్రదర్శన నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు. అర్ధనారీశ్వరం నృత్య ప్రదర్శనను రిత్విక్ వెంకట్, చార్మిల వెంకట ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మెజిషియన్ సామల వేణు, కనకదుర్గ నృత్య విభావరి డైరెక్టర్ నిర్మల ప్రభాకర్, గ్రేహౌండ్స్ అదనపు ఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు, కళావిపంచి వ్యవస్థాపకులు బొప్పన నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్ లింగాయత్ మహార్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

గోషామహల్, మే 4 ప్రభాతవార్త: మహానగరంలో వచ్చే నెల జూన్ 4వ తేదీన లింగాయత్ మహార్యాలీని చేపడుతున్నట్లు తెలంగాణ లింగాయత్ సమన్వయ సమితి కన్వీనర్ శంకరప్ప పాటిల్, బసవ కృప మాసప త్రిక ప్రకాశకులు, కల్వ మల్లిఖార్జునప్ప తెలిపారు. గురువారం జియాగూడ బసవ మండప్‌లో ఛలో హైదరాబాద్ లింగాయత్ మహార్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛలో హైదరాబాద్ లింగాయత్ మహార్యాలీ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జూన్ 4వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి సుమారు రాష్ట్రంలోని 25 సంఘాల ప్రజలు విశేషంగా హాజరవుతున్నారన్నారు. అలాగే కర్ణాటక, తెలంగాణ, ఎపిలకు చెందిన ఫీఠాధిపతులు లింగాయత్ సమాజ్‌ల ప్రతి నిధులు దాదాపు 5 లక్షలవరకు భక్తులతో సహా హాజరవుతున్నట్లు తెలిపారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే సమావేశంలో లింగాయత్ సమాజ్‌కు సదుపాయాన్ని కల్పించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఇటివల పార్లమెంట్‌లో సైతం బసవేశ్వరుడు, బోధనలు చేసినవి అచరించాలన్నారు. అలాగే కేంద్రప్రభుత్వం లింగాయత్ కులస్తులను ఓబిసిలోకి చేర్చాలన్నారు. బసవేశ్వరుడి వచన, సాహిత్యాన్ని పాఠ్యాంశాలుగా ప్రచురించాలన్నారు. హైదరాబాద్ 150 అడుగుల బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, బసవ లింగాయత్, వీరశైవలింగాయత్‌ల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేయ్యికోట్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో దినేష్‌పాటిల్, విజయ్‌కుమార్‌పట్నే, అనిల్‌కుమార్‌పాటిల్, ప్రభాకరప్ప, నాగరాజ్ కాల్పే, జి.మధు, యశ్వంత్‌రావు పాటిల్, శ్రీదేవిపాటిల్, సంజీవ్‌పాటిల్, రాజ్యశ్రీ, సునీ కాల్పే పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పోరాటంతోనే రోడ్లు ఓపెన్ : రంగ రవీందర్ గుప్త

కంటోన్మెంట్, మే 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఆర్మీ ఏఒసి సెంటర్ ప్రాంతాల్లో మూసివేసిన రోడ్లను తిరిగి ఓపెన్ చేయించినందుకు అలుపెరుగని పోరాటం చేసిన మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిని 7వ వార్డుకు చెందిన తెలంగాణ ఉద్యమ నేత రంగ రవిందర్ గుప్త ఆధ్వర్ యంలో మర్రి రాజశేఖర్ రెడ్డికి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రోడ్డును ఓపెన్ చేయించినందుకు బిఆర్ఎస్ చేపట్టిన ఉద్యమాలతోనే రోడ్లు ఓపెన్ అయినాయని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా 7వ వార్డులో గాంధీ కమ్యూనిటీ హాల్, హన్‌మాన్ టెంపుల్ ప్రాంతాల్లో రహదారులను ఓపెన్ చేయడం వల్ల భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్ యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు మహేశ్వరీ, వసంత, సునీత, శ్యామల, వైష్ణవి,మేరీ, దయాకర్‌రావ్, ప్రవీణ్‌యాదవ్, వినోద్,గోపి, జార్జ్ పాల్గొన్నారు.

'నవరత్నమాల' పేరుతో సామూహిక సంకీర్తనార్చన

చిక్కడపల్లి,మే 4 ప్రభాతవార్త: పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీసాయి మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో 'నవరత్నమాల' పేరుతో సామూహిక సంకీర్తనార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అకాడమి డైరెక్టర్ వసుధామూర్తి తెలిపారు. ఆలిండియా రేడియో టీవీ కళాకారుడఉ గౌరీభట్ల లక్ష్మణమూర్తి శిష్యులతో కలిసి స్వామివారికి అన్నమయ్య స్వరార్చన చేస్తున్నట్లు వివరించారు. 5వ తేదీనుంచి 7వ తేదీవరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 5న నల్లకుంటలోని శృంగేరి శంకర్‌మఠ్‌లో, 6న మేడ్చల్ జిల్లా ఎదులాబాద్ లోని గోదాసమేతమన్నారు రంగనాయకస్వామిదేవాలయంలో,7న నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం పాలెం గ్రామంలోని కూర్మగిరి సుందర లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో ఈ కార్యక్రమాలుంటాయన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

గన్‌ఫౌండ్రి, మే 4 ప్రభాతవార్త: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని కింగ్‌కోటి గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. బిజెపి దళిత మోర్చ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఉపాధ్యక్షుడు ఓంప్రకాష్‌బిస్వా ముఖ్యఅతిథిగా విచ్చేసి రోగులకు పండ్ల పంపిణిచేశారు. ఈ కారక్రమం లో డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా, గోల్కొండ జిల్లా ఎస్సీమోర్చ అధ్యక్షుడు రాజేందర్‌సింగ్, ప్రధాన కార్ యదర్శి అనిల్‌కుమార్, గోల్కొండ జిల్లా ప్రతినిధి మంత్రి సురేష్, గోషామహల్ నియోజకవర్గం ఎస్సీమోర్చ కన్వీనర్ బసంత్‌కుమార్, కో-కన్వీనర్ మహేష్‌కుమార్, చంద్రకిషోర్‌తోపాటు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచముఖ ఆంజనేయస్వామి

ఆలయంలో మేయర్ పూజలు

నిజాంపేట్, మే 4 ప్రభాతవార్త: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ ఇందిరమ్మకాలనీలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదిత్యాది నవగ్రహ సుబ్రహ్మణ్య ఓష్ఠ యంత్ర ధ్వజ స్తంభ శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవంలో గురువారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం.03/EE/CIRCLE-17/KZ/GHMC/2023-24 తేది:03.05.2023

పనిపేరు: సివిల్ పనులు (05) నం. అంచనా మొత్తం/ECV : రూ.90.82 లక్షలు. డౌన్‌లోడ్ ప్రారంభ/ముగింపు తేది మరియు సమయం : క్రమ.సంఖ్య: 1 నుండి 03 పనుల కొరకు: 04.05.2023 మ.12.00గం. నుండి 11.05.2023 మ.12.00గం.వరకు మాత్రమే. అధికారి పేరు మరియు చిరునామా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, GHMC. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://www.tender.eprocurement.gov.in పద్ద చూడవచ్చును. ఇ-మెయిల్ చిరునామా : eec17.ghmc@gmail.com మొబైల్ నం.7995009076.

DIPR.No.1211-PP/CL/Advt/1/2023-24 తేదీ: 04.05.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, K.Z, GHMC.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT: RED HILLS, HYDERABAD
A.B.R.C.F No: 474 OF 2021

BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited.,Himayathnagar Branch,
Rep by its: Senior Manager cum GPA Holder
Mrs.D.Ramya Reddy & 4 Others
.....DISPUTANT

Mr.Chinnapa Reddy Yeruva, S/o. Thomas Reddy,Aged about 42 Years,R/o.H.No:8-98,NSL Colony, Beeramguda,Patancheru Mandal, Ameenpur,Medak District, PIN: 502032,Occ:Busi ness, M/s.Mr. Mechanic Car Care, No:8-98,NSL Colony, Beeram guda, Patancheru Mandal, Ameenpur, Medak District, PIN:502032, Telangana State.
Opponent No:3

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 31,22,960-00 (Thirty one lakh twenty two thousand nine hundred and sixty only)** and the same is posted to Date:09-06-2023 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, No: 11-05-338, Near Niloufer Hospital, RED HILLS, HYDERABAD-500 004 at 11-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator, No: 11-05-338, Near Niloufer Hospital, RED HILLS, HYDERABAD-500 004 on that day the case will be disposed on its merits as exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
S. RAVI KANTH
Advoate
M/s.Shriram Chits INDIA (P) Ltd.
Himayathnagar Branch
Hyderabad.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT: RED HILLS, HYDERABAD
A.B.R.C.F No: 472 OF 2021

BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited.,Himayathnagar Branch,
Rep by its: Senior Manager cum GPA Holder
.....DISPUTANT

Mr.Mirza Naseer Baig, S/o.Mirza Osman Baig, Aged about 45 Years, R/o.H.No:18-1-371/ 1,Tallakunta, Chandrayangutta, Hyderabad,PIN:500 005,Occ:Business, M/s.Baig Agencies.
Mr.Mohammed Moosa,S/o.Mohammed Ibrahim,Aged about 45 Years, R/o.H.No: 18-01-369,Tallakunta, Chandrayangutta, Hyderabad,PIN:500 005,Occ:Record Assistatn,O/o. Div

ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే బలాల

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, చిత్రంలో మాజీ కార్పొరేటర్ సునరితారెడ్డి తదితరులు

మలక్‌పేట, మే 4 ప్రభాతవార్త: నియోజకవర్గంలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సుమారు 2 కోట్ల 19 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్ సునరితారెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. ఇందిరా నగర్ వద్ద రూ. 10.20 లక్షలతో సిసి రోడ్డు పనులు, ఫ్రెండ్స్ కాలనీలో రూ. 13.50 లక్షలతో సిసి రోడ్డు, ఈస్ట్ ప్రశాంత్‌నగర్‌వద్ద రూ. 29.89 లక్షలతో సిసి రోడ్డు పనులు, శాలివాహననగర్‌లో రూ. 6.50లక్షలతో సిసి రోడ్డు, శాలివాహననగర్ పార్కను రూ. 55లక్షలతో థీం పార్కుగా నిర్మించే పనులు, రూ. 29లక్షలతో స్మశానవాటికలో అభివృద్ధి పనులు, కృష్ణతులసి నగర్‌లో రూ. 15.35 లక్షలతో బాక్స్ డ్రెయిన్ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే్య బలాల మాట్లాడుతూ మూసారాంబాగ్‌లో గురువారం రూ. 2 కోట్ల 19 లక్షల విలువగల పలు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.

మలక్‌పేట నియోజకవర్గంలో కోట్లాదిరూపాయలతో ఇప్పటివరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. అదే విధంగా ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నూతన కమ్యూనిటీ హాల్, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు హరిగోవింద్ ప్రసాద్ ఎమ్మెల్యే బలాలను కోరగా వెంటనే ఆయన స్పందించి నిర్మాణ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. మలక్‌పేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ ప్రదీప్‌కుమార్, విద్యుత్ శాఖ ఎఇ ప్రీతి, నాయకులు తీగల అజిత్‌రెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, చల్లూరి రఘునందన్‌రెడ్డి, కనుకుల రవీందర్‌రెడ్డి, హరిగోవింద్ ప్రసాద్, పవన్, గౌర శశిధర్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు తోడ్పడుతాయి : మేయర్ మేకల కావ్య

జవహర్‌నగర్, మే 4 ప్రభాతవార్త : వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో తోడ్పడతాయని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య అన్నారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న ఎండలకు ప్రజలు తొందరగా దాహార్తికి లోన్ అవుతారని వారికి అందుబాటులో ఉండే విధంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రధాన కూడల్లో స్వచ్ఛంద సంస్థలు, నాయకులు స్పందించి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీ మార్కెట్‌రోడ్, మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్‌నగర్‌లో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, పల్లపు రవి, గొడుగు వేణు, బలి రోజా, జిట్ట శ్రీవాణి, సంగారెడ్డి శారద, నవీన్ గౌడ్, కోఆప్షన్ సబ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారుక్ తదితరులు పాల్గొన్నారు .

డివిజన్లలో సిసి రోడ్డు పనులను పరిశీలించిన మేయర్ పారిజాత

రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత

సరూర్‌నగర్, మే 4 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 8, 18 డివిజన్లలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను గురువారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆయా డివిజన్లలో పర్యటించి స్థానిక కార్పొరేటర్లు గూడెపు ఇంద్రసేన, బండారి మనోహర్‌లతో కలిసి రోడ్డు నిర్మాణపు పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిఇఇ జ్యోతి, స్థానిక కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మగా మారిన లిఫ్ట్

మహిళలు వృద్ధులకు తప్పని ఇబ్బందులు

లక్షలు హెచ్చించిన ఎప్పుడూ మూగనోమే

అధికారుల వైఫల్యానికి నిదర్శనం

ఎల్.బి.నగర్, మే 4 ప్రభాతవార్త : అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. సరూర్ నగర్, ఎల్బీ నగర్, హయత్‌నగర్ సర్కిళ్లకోసం ఏర్పాటుచేసిన లిఫ్ట్ గత మూడు రోజులుగా మూగనోము పట్టింది. సర్కిల్ కార్యాలయంలో లిఫ్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి సాంకేతికపరమైన సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. సర్కిల్ కార్యాలయానికి నిత్యం వందలాదిమంది వివిధ పనుల కోసం వస్తుంటారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు పై అంతస్తులకు వెళ్లాలంటే లిఫ్ట్ పనిచేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంది. అదేవిధంగా సాంకేతికపరమైన లోపంతో లిఫ్ట్ పనిచేయకపోవడం వల్ల అధికారులు, సిబ్బంది కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. లిఫ్ట్ ఏర్పాటు చేసే సమయంలో సరైన నాణ్యత ప్రమాణాలు ఉన్న లిఫ్టును కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లే తరచూ సాంకేతిక పరమైన సమస్యరావడంతో లిఫ్టు పనిచేయకుండా పోతుందని పలువురు అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి కార్యాలయంలో లిఫ్ట్ పనిచేయకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని పలువురు అంటున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసినప్పటికీ లిఫ్ట్ ఎందుకు మురాయిస్తుందో అధికారులకే తెలియాలని వివిధ పనుల కోసం కార్యాలయానికి వస్తున్న వారు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనాన్ని నీళ్ళల ఖర్చు చేస్తున్న అధికారులు వెంటనే మొరాయిస్తున్న లిఫ్ట్ ను బాగు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభు సార్ ఆశయాలను కొనసాగిస్తాం : సిద్దాల బీరప్ప, బి.శ్రీనివాస్‌రెడ్డి

ప్రభు సార్‌కు నివాళులర్పిస్తున్న ఛైర్మన్ బీరప్ప, వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిలు

సరూర్‌నగర్, మే 4 ప్రభాతవార్త: విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన లార్డ్స్ పాఠశాల వ్యవస్థాపకుడు బిబి ప్రభు సార్ ఆశయాలను కొనసాగిస్తున్నామని లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు స్పష్టం చేశారు. బడంగ్‌పేట్‌లోని శివనారాయణపురం లార్డ్స్ పాఠశాలలో గురువారం ప్రభు సార్ 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు ఉపాధ్యాయులతో కలిసి ప్రభు సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాలను స్థాపించి వేలాది మంది విద్యార్థుల్లో విద్యా జ్యోతులు వెలిగించిన ప్రభు సార్ లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలి: మల్‌రెడ్డి రామ్‌రెడ్డి

నియామక పత్రం అందజేస్తున్న మల్‌రెడ్డి రామ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మే 4 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్‌రెడ్డి రామ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఎస్సీ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బి.రాజ్ కుమార్, ఎల్బీనగర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బి.రాజశేఖర్ జారీచేసిన నియామక పత్రాలను మల్‌రెడ్డి రామ్‌రెడ్డి గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా కె.నవీన్‌కుమార్, బియన్‌రెడ్డినగర్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కె.నర్సింగ్‌రావులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పాలనలో అనేక ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. పార్టీలోని నాయకులు, కార్యకర్తలు ఉమ్మడిగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, మే 4 ప్రభాతవార్త : ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. కార్పొరేటర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖతోపాటు వివిధ శాఖల అధికారులు, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాంతీయ గ్రూపు లు, రీజినల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలసి డివిజన్‌లో పర్యటించి సమస్యలపై పరస్పర చర్చా కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతన రోడ్లు చేపట్టాలని, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని, చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్ చేయాలని, రోడ్డుపై వ్యర్థాలు, మట్టిదిబ్బలు తొలగించాలని తదితర సమస్యల గురించి స్థానికులు కార్పొరేటర్ భాగ్యలక్ష్మి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆమె స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. డివిజన్‌లోని అన్ని సమస్యలను పరిష్కరించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. నిత్యం డివిజన్‌లో వివిధ శాఖల అధికారుల తో కలిసి పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు.

పేదల పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్ : కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్

జవహర్‌నగర్, మే 4 ప్రభాతవార్త : పేద ప్రజల పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్ అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం 58 జీవో ద్వారా మంజూరైన 350 ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కట్టుకున్న ఇండ్లకు 58 జీవో ద్వారా చట్టబద్ధంగా హక్కును కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ పేదల ప్రభుత్వమని, వారి వెన్నంటి ఉండి అభివృద్ధికి తెలిపారు. ఎన్నో ఏళ్లగా పరిష్కారం గాని సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరించారని తెలుపుతూ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ , బిఆర్ఎస్ నాయకులు సింగన్న బాలరాజ్, జక్కుల భాస్కర్, నగేష్, చందు, కృష్ణ, గణేష్, వాహబ్, ఆనందాస్ ప్రకాష్, రుక్ముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ పరిధిలోని కాలనీల్లో దశలవారిగా సమస్యలను పరిష్కారం

హయత్‌నగర్, మే 4 ప్రభాతవార్త: డివిజన్ పరిధిలోని కాలనీల్లో ఉన్న సమస్య లను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి దశలవారిగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొ రేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలో సమ స్యలను తెలుసుకున్నారు. అనంతరం సీఎస్ఆర్ కాలనీలో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను పర్యవేక్షించారు. సీసీరోడ్డు పనులలో నాణ్యతను పాటిం చాలని సూచించారు. జెల్లయాదవ్‌నగర్‌కాలనీలో కరెంటు స్థంభాలు, విద్యుత్ దీపాలు, భూగర్భ డ్రైనేజీ తదితర పనులను పూర్తిచేయాలని కాలనీ వాసులు కోరారు. దీనిపై కార్పొరేటర్ స్పందిస్తూ పనులను సాధ్యమయినంత త్వరలో పూర్తిచేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో శివయాదవ్, నర్సింహ, కృష్ణ, శ్రీకాంత్‌యాదవ్, రామారావు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి కృషి : సైపుద్దీన్ షఫీ

మలక్‌పేట, మే 4 ప్రభాతవార్త: ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని ఓల్డ్ మలక్‌పేట డివిజన్ ఎంఐఎం నాయకుడు సైపుద్దీన్ షఫీ పేర్కొన్నారు. డివిజన్‌లోని పద్మనగర్‌లో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి డిఇ ప్రదీప్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఇప్పటివరకు డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడడం జరిగిందన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడడానికి ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులను కోరారు. నిత్యం డివిజన్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి పాదయాత్రలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొసగుండ్ల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మే 4 ప్రభాతవార్త : శ్రీశ్రీశ్రీ కొసగుండ్ల లక్ష్మీనరసింహస్వామి జయంతి, కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. చైతన్యపురి డివిజన్ ఫనిగిరికాలనీలోని కొసగుండ్ల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జరిగిన స్వామి వారి కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, నరిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రబు, జలంధర్, గణేష్, నర్సింహులు, దేవాలయం, కాలనీ సబ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీ బంగారు గవ్వల రేణుక ఎల్లమ్మ వార్షిక బ్రహ్మోత్సవాలు

ఎల్.బి.నగర్, మే 4 ప్రభాతవార్త : కొత్తపేట గణేష్ నగర్ కాలనీలోని శ్రీ బంగారు గవ్వల రేణుక ఎల్లమ్మ దేవాలయం 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయని దేవాలయం వ్యవస్థాపకులు కట్ట వెంకటేశం స్వామి ముదిరాజ్ తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాలు కళ్యాణ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దేవాలయంలో అమ్మ వారి ధ్వజస్తంభ ప్రతిష్టాపన గణపతి సుబ్రహ్మణ్యస్వామి శివలింగం మహా లక్ష్మి నందీశ్వరుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 5వ తేదీ నుంచి తొమ్మిదవ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని దేవాలయం వ్యవస్థాపకులు కట్ట వెంకటేశం స్వామి ముదిరాజ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

మే డే సందర్భంగా క్రికెట్ పోటీలు

క్రికెట్ ఆడుతున్న హరికృష్ణయ్య

ఎల్.బి.నగర్, మే 4 ప్రభాతవార్త : సరూర్‌నగర్ సర్కిల్ లేబర్ అడ్డా సిఐటియు ఆధ్వర్యంలో మే డే వారోత్సవాల సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల పిల్లలతో క్రికెట్ ఆటలు, పాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సరూర్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ హరికృష్ణయ్య హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్ మాట్లాడుతూ మేడే 137వ వారోత్సవాల సందర్భంగా వారం రోజులు పాటు కార్మికులు, కార్మికుల పిల్లలతో ఆటలు, పాటల పోటీలను మేడే పండగలాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పోరాటం ద్వారా కార్మిక చట్టాలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ సర్కిల్ సిఐటియు కన్వీనర్ మల్లెపాక వీరయ్య, సర్కిల్ సిపిఎం పార్టీ కార్యదర్శి సిహెచ్.వెంకన్న, కార్యవర్గ సబ్యులు జి.మనోహర్, కట్ట శ్రీనివాస్, ఎం.గోపినాయక్, కడారి రాములు, సంధ్య, యశోద, నవీన్, పి.వెంకటేష్, బి. నరసింహ, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య... గొంతు నులిమి బండరాయితో మోది హత్య

జవహర్‌నగర్, మే 4, ప్రభాతవార్త : ఓ వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు గొంతు నులిమి, తలపై బండరాయితో మోది దారుణంగా హత్య చేసిన సంఘటన గురువారం జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... నెల్లూరుకు చెందిన పొదలకూరు సురేష్ (40) కౌకూర్ లోని రాగం నాగేందర్ వద్దకు వచ్చి తాను రిసాల బజార్లో ఉంటున్నానని, కుటుంబ సబ్యులు వస్తారని, తనకు ఇల్లు అద్దెకు కావాలని, కోరాడు. దీంతో నాగేందర్ తన ఇంటి పక్కనే ఉన్న మరో ఇంట్లో ఓ పోర్షన్ సురేష్ కు అద్దెకిచ్చాడు. సురేష్ ఆ ఇంట్లో ఉంటూ సమీపంలోని జనప్రియ అపార్ట్‌మెంట్‌లో పెయింటింగ్ పనులు చేస్తూ ఉంటున్నాడు. కాగా రోజు తన స్నేహితులతో మద్యం సేవిస్తూ ఇబ్బంది కలిగిస్తుండడంతో స్థానికులు నాగేందర్‌కు ఫిర్యాదుచేశారు. దీంతో నాగేందర్ తనఇంటిని ఖాళీచేయించి సురేష్‌కు అడ్వాన్స్‌ని తిరిగి ఇచ్చాడు. గురువారం ఉదయం కౌకూర్‌లోని కిందిబస్తీ హనుమాన్ టెంపుల్ వద్ద సురేష్ అనుమానాస్పదంగా రక్తపు మడుగులో ఉండడానికి గమనించిన స్థానికులు జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సురేష్ మెడకు టవల్ బిగించి, గొంతు నులిమి ఆపై బండరాయితో తలపై మోది హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్రను రప్పించి ఆధారాలు సేకరించారు. పోలీసులు ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

బండ చెరువు సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులకు వినతి

బండ చెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్లు, అధికారులు

మల్కాజిగిరి, మే 4 ప్రభాతవార్త: ఈస్ట్ ఆనంద్‌భాగ్‌డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, రాజ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులతో కలిసి బండ చెరువును పరిశీలించారు. దోమల సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గుర్రపు డెక్క తొలగించి, బండ చెరువు డిసిల్టింగ్ చేయాలని, చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు, బండ చెరువు సుందరికరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసి రాజు, ఈఈ లక్ష్మన్, ప్రాజెక్ట్ సీఈ సురేష్, ఎస్ఈ ఆనంద్, డీఈ పవన్, ఏఈ పృద్వి, ఏసిపీ గజానంద్, డీఈ మహేష్, డీఈ లౌక్య, ఏఈలు సత్యలక్ష్మి, శ్రీకాంత్, బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, వివిధ కాలని అసోసియేషన్ సబ్యులు పెంటయ్య, విజయ కుమార్, రమేష్, యాదగిరి, బాబు సింగ్, ఉమేష్ సింగ్, ఆగమయ్య, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్‌లో నిరుద్యోగ సభ ఏర్పాట్లను పరిశీలించిన రోహిత్‌చౌదరి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న రోహిత్ శర్మ తదితరులు

ఎల్.బి.నగర్, మే 4 ప్రభాతవార్త : సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం మైదానాన్ని ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి గురువారం పరిశీలించారు. ఈనెల 8వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరసన బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో రోహిత్ చౌదరి ఏర్పాట్లను పరిశీలించారు. 8న జరిగే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియంగా గాంధీ హాజరవుతారని ఆయన తెలిపారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి రామ్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత, బండి మధుసూదన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలుతాయి మహాప్రభో

చెత్తను తొలగించండి - వ్యాధులను నివారించండి

రోడ్డు పక్కన చెత్త దృశ్యం

ఎల్.బి.నగర్, మే 4 ప్రభాతవార్త : రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించే విషయంలో పారిశుద్ధ్యవిభాగం అధికారులు శ్రద్ధ వహించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. మండుతున్న ఎండాకాలంలో ఆకస్మికంగా వర్షాలు కురుస్తుండడంతో ఈగలు దొమలు వ్యాప్తి చెందుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చైతన్యపురి డివిజన్ న్యూ దిల్ సుఖ్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ మూడు కాలనీ సంక్షేమ సంఘం భవనం రోడ్డు పక్కన చెత్త పేరుకుపోతున్న పారిశుద్ధ్య విభాగం అధికారులు సిబ్బంది పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మూల మీద చెత్త వేయడంతో స్థానికంగా తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ విభాగం అధికారులు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా చేయాలని ఎవరైనా చెత్త వేస్తే వారికి జరిమానా విధించాలని కూడా మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పార్టీకోసం పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

శ్రవణ్‌కుమార్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సైదాబాద్, మే 4 ప్రభాతవార్త: పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణా ప్రభుత్వ కార్మిక శాఖ శ్రమ శక్తి అవార్డు అందుకున్న బిఆర్‌టియు ఎల్‌బినగర్ కార్మిక విభాగం ఇంఛార్జి ఉప్పల శ్రవణ్ కుమార్ గుప్తాను గురువారం ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ రంగాల్లో పనిచేసే కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, మహేష్ దేశ్పాక్, శ్రీనివాస్, తిలక్‌రావు, శ్రీధర్, మధుసాగర్, ప్రకాష్, రవి, నరేష్, ఎల్లేందర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు బాటసారులకు మేలు చేస్తాయి

తార్నాక, మే 4 ప్రభాతవార్త: ఎండాకాలంలో చలివేంద్రాలు బాటసారుల కు ఎ